మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | బుధవారం | 17-09-2025 | సంపుటి : 14 | సంచిక :102 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Wednesday | 17-09-2025 | Volume :14 | Issue:102 | Pages:8 | Cost : 3 |



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066



# ట్రాన్స్‌జెండర్‌లకు గౌరవం..

## రేవంత్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం



**హైదరాబాద్, సెప్టెంబర్ 16 (నమస్తే హైదరాబాద్)**హైదరాబాద్ మెట్రోలో 20 మంది ట్రాన్స్‌జెండర్ల (ను సెక్యూరిటీ గార్డులుగా నియమించింది తెలంగాణ ప్రభుత్వం . ఈ క్రమంలో మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ గార్డులుగా నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. సెక్యూరిటీ గార్డు నియామకాల కోసం దాదాపు 300 నుంచి 400 మంది దరఖాస్తు చేసుకోగా, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ట్రాన్స్‌జెండర్ల అభ్యున్నతికి, వారు ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి  సంకల్పించారని.. ఈ నేపథ్యంలోనే వీరిని నియమించారని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్లు సమాజంలో గౌరవంగా బతకాలనే ఉద్దేశంతో ఈ అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు. వారు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఇతర ట్రాన్స్‌జెండర్లకు కూడా ఆదర్శంగా నిలవాలని చెప్పుకొచ్చారు. వీరు ఈ సమాజానికి ఏ మాత్రం తక్కువ కాదని నిరూపించుకోవాలని తెలిపారు. ట్రాన్స్‌జెండర్‌లకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి కచ్చితంగా అమలు చేస్తారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

# రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం..



**హైదరాబాద్, సెప్టెంబర్ 16 (నమస్తే హైదరాబాద్)** సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలం గ్రామాల రైతులు మాజీ మంత్రి హరీశ్‌రావును సోమవారం కలిసి పలు సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ రైతులు భూములు కోల్పోకుండా అలైన్‌మెంట్‌లో మార్పులు చేసే విధంగా తమ పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తానని అన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్) ప్రాజెక్టు అలైన్‌మెంట్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టారీతిగా మారుస్తూ పేద రైతుల పొట్ట కొడుతున్నారని హరీశ్‌రావు ఆరోపించారు అలైన్‌మెంట్ మార్పుతో పేద బడుగు బలహీనవర్గాలకు చెందిన రైతులే తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఓఆర్ఆర్ నుండి ట్రిబుల్ ఆర్ వరకు 40 కి.మీ దూరం ఉండవలసి ఉండగా 23 కి.మీ దూరంలో ట్రిబుల్ ఆర్‌ను ప్రభుత్వం చేపట్టిందని, సొంత భూములకు మేలు కలిగేలా ముఖ్యమంత్రిఅలైన్‌మెంట్‌ను అడ్డగోలుగా మార్చడం దుర్మార్గపు చర్య అని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి రైతులకు న్యాయం చేయకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలతో ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన హెచ్చరించారు.

# బతుకమ్మ షార్ట్ ఫిల్మ్ పోటీలు..



**హైదరాబాద్, సెప్టెంబర్ 16 (నమస్తే హైదరాబాద్)**తెలంగాణలో బతుకమ్మ పండుగ ను ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారు. బతుకమ్మకు సంబంధించిన పాటలను పాడుకుంటూ

2లో

# భట్టి విక్రమార్క సంచలన వ్యాఖ్యలు..

**హైదరాబాద్, సెప్టెంబర్ 16 (నమస్తే హైదరాబాద్)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రైవేటు కాలేజీలతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలం అయిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు.. హామీ ఇచ్చిన ప్రకారం రూ.1200 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. ఈ వారంలో రూ. 600 కోట్లు, దీపావళికి మరో రూ. 600 కోట్లు విడుదల చేస్తామని ఆయన తెలిపారు.గత బీఆర్ఎస్ దశాబ్ద పాలనలో ఫీజు రీయింబర్స్‌మెంట్ వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని భట్టి విక్రమార్క ఆరోపించారు. బీఆర్ఎస్ రీయింబర్స్‌మెంట్ ఫీజులు చెల్లించకుండా ఆ భారాన్ని తమ మీద మోపిందని విమర్శించారు. గత ప్రభుత్వం విచ్ఛిన్నం చేసిన వ్యవస్థల్ని తాము సరి చేసుకుంటూ వెళ్తున్నామని



తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కాలేజీ యాజమాన్యాలతో మాట్లాడినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వానికి భారమైన రూ. 1200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించేందుకు నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలతో చర్చలు సఫలం అయినట్లు గుర్తు చేశారు. కాలేజీ యాజమాన్యాలు సానుకూలంగా స్పందించి బంద్ విరమణకు అంగీకరించాయని భట్టి విక్రమార్క వెల్లడించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలన్న డిమాండ్‌తో ఉన్నత విద్యాసంస్థల సంఘాల సమాఖ్య(ఫాతీ) అన్ని కాలేజీలను నిరవధికంగా బంద్ చేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. సమస్య తీవ్రత నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలతో చర్చలు జరిపింది. ఈ నేపథ్యంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు సీఎం రేవంత్ రెడ్డి ఓకే చెప్పిడంతో కథ సుఖాంతం అయ్యింది.

# ప్రైవేటు కాలేజీల ఆందోళనలకు సంపూర్ణ మద్దతు



**హైదరాబాద్, సెప్టెంబర్ 16 (నమస్తే హైదరాబాద్)**  ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యా వ్యవస్థను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ మొత్తాన్ని విడుదల చేయాలని కోరుతూ ప్రైవేట్ కాలేజీలు చేస్తున్న ఆందోళనకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నుంచి ఒక్క పైసా కూడా రీయింబర్స్‌మెంటు బకాయిలు ఇవ్వలేదని, బకాయిలు భారీగా పెరిగిపోవడంతో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితులు ఏర్పడ్డాయని, కాలేజీలను తాత్కాలికంగా మూసివేయాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. కాగా, ప్రభుత్వ మాటలకు, చేతలకు పొంతన లేదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. హుజూరాబాద్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెండేళ్ల ఫీజులు బకాయి పెడితే.. ఈ సర్కారు ఇప్పటి వరకూ పైసా ఇవ్వలేదని మండిపడ్డారు.

# మోదీ పుట్టినరోజున బిహార్‌లో చలో జీతే హై చిత్ర ప్రదర్శన




**పాట్నా: సెప్టెంబర్ 16 (నమస్తే హైదరాబాద్)**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 17న తన 75వ పుట్టినరోజు  జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ  ప్రత్యేకంగా సేవా పక్వాడ పేరుతో దేశవ్యాప్తంగా 17వ తేదీ నుంచి అక్టోబర్ 2 వరకూ సేవాకార్యక్రమాలు నిర్వహించనుంది. బిహార్ బీజేపీ యూనిట్ మోదీ పుట్టినరోజును మరింత ప్రత్యేకంగా జరుపుకోనుంది. ప్రధానమంత్రి బాల్యం నేపథ్యంలో రూపొందిన 'చలో జీతే హై' చిత్రాన్ని రాష్ట్రంలోని 243 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బుధవారంనాడు ప్రదర్శించనుంది. దీనితో పాటు రెండువారాల సేవాపక్వాడ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాలు, క్లీన్లీనెస్ డ్రైవ్, పీఎం మోదీ సాధించిన విజయాలపై ఎగ్జిబిషన్, చర్చాగోష్టులు నిర్వహించనుంది. ప్రధాని మోదీ బాల్యం నేపథ్యంలో రూపొందిన 'చలో జీతా హై' చిత్రాన్ని ప్రధాని పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా  ప్రదర్శించనున్నట్టు కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ తెలిపారు. ఇందుకోసం ఎల్ఈడీలు అమర్చిన 243 వాహనాలను సిద్ధం చేశామని చెప్పారు. 'ఇది కేవలం సినిమా కాదు,

2లో

# మోదీపై సీఎం ప్రశంసలు

**న్యూఢిల్లీ: సెప్టెంబర్ 16 (నమస్తే హైదరాబాద్)** భారతీయ జనతా పార్టీ పై విపక్షాల 'ఓట్ చోరీ' అరోపణలను ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా బలంగా తిప్పికొట్టారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ  'హృదయాలను దోచుకున్నారు, ఓట్లను కాదు' అని అన్నారు. అంతర్జాతీయ ఖ్యాతిని మోదీ ఆర్జించారని ప్రశంసలు కురిపించారు. మంగళవారంనాడు ఢిల్లీలోని ఒక మాల్‌లో జరిగి విశ్వపరిక్రమ పూజా కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేఖా గుప్తా మాట్లాడుతూ, బాలకృష్ణుడు చిన్నతనంలో వెన్నంటే ఎంతో ఇష్టపడే వాడని, అందుకే ఆయనను అంతా వెన్నదొంగగా ముద్దుగా పిలుచుకునే వారని

2లో

# ఉన్నత విద్యా సంస్థలకు 600కోట్లు!



**హైదరాబాద్, సెప్టెంబర్ 16 (నమస్తే హైదరాబాద్)** రాష్ట్రంలో ఉన్నత విద్యాసంస్థల సమ్మె కథ సుఖాంతమైంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలన్న డిమాండ్‌తో ఉన్నత విద్యాసంస్థల సంఘాల సమాఖ్య(ఫాతీ) సోమవారం నుంచి అన్ని కాలేజీలను నిరవధికంగా బంద్ చేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. సమస్య తీవ్రత నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సమాఖ్య ప్రతినిధులతో ఆదివారం అర్ధరాత్రి వరకు చర్చలు జరిపింది. సోమవారానికి చర్చల్ని వాయిదా వేసింది. అయితే ముందు ప్రకటించినట్టుగానే సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు కాలేజీలు బంద్ పాటించాయి. చర్చలు ఫలప్రదమైతే సమ్మె విరమిస్తామని, విఫలమైతే కొనసాగిస్తామని సమాఖ్య ప్రతినిధులు ఆదివారం రాత్రే స్పష్టం చేశారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీఎస్ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీపకుమార్ సుల్తానియా సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. యాజమాన్యాల ప్రతినిధులతో జరిగిన చర్చల వివరాలను ముఖ్యమంత్రికి చెప్పారు. ఇప్పటికే హామీ ఇచ్చిన రూ.1200 కోట్లు వెంటనే విడుదల చేయాలని కోరుతున్నారని తెలిపారు. నెల మధ్యలో ఉన్నందున నిధుల సమస్య ఉందని అధికారులు సీఎంతో చెప్పినట్లు తెలిసింది. తక్షణమే రూ.300 కోట్ల వరకు విడుదల చేయొచ్చని అధికారులు చెప్పినట్లు సమాచారం. అయితే, కనీసం సగం

2లో

# ఉన్నత విద్యా సంస్థలకు 600కోట్లు!

నిధులైనా వెంటనే విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం సీఎస్ రామకృష్ణారావు, ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఇతర ఉన్నతాధికారులు సమాఖ్య ప్రతినిధులతో మళ్లీ చర్చలు జరిపారు. సాయంత్రం భట్టి, శ్రీధర్‌బాబు, ఉత్తమ్ చర్చల్లో పాల్గొన్నారు. సీఎం పేర్కొన్నట్లుగా రూ.600 కోట్లు తక్షణమే విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు భట్టి ప్రకటించడంతో సమ్మె విరమిస్తామని యాజమాన్యాలు తెలిపాయి. అనంతరం మంత్రులు, సంఘాల ప్రతినిధులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

**విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యం: భట్టి**

ఫీజు రీయింబర్స్‌మెంట్ తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైన అంశమని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. బీఆర్ఎస్ సర్కారు గత పదేళ్లలో ఈ వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసిందని ఆరోపించారు. రూ.వేల కోట్ల బకాయిల భారాన్ని తమకు వారసత్వంగా ఇచ్చిందని విమర్శించారు. వారు విచ్ఛిన్నం చేసిన వ్యవస్థలను బాగుచేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని చెప్పారు. కళాశాలల యాజమాన్యాలకు ఇప్పటికే అందించిన టోకెన్లకు సంబంధించి రూ.600 కోట్లు వెంటనే విడుదల చేయాలని, మిగతా బకాయిలు కూడా ప్రతినెలా చెల్లించేలా చూడాలని సీఎం నిర్ణయించినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఫీజు రీయింబర్స్‌మెంట్ హేతుబద్ధీకరణపై సలహాల కోసం ఓ కమిటీ వేయాలని సీఎస‌కు ఆదేశాలు ఇచ్చినట్లు భట్టి చెప్పారు. మూడు రోజుల్లో అధికారులతో కమిటీని ప్రకటిస్తామన్నారు. ఇందులో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతోపాటు యాజమాన్యాల నుంచి కూడా కొందరిని సభ్యులుగా తీసుకుంటామని చెప్పారు. రీయింబర్స్‌మెంట్ సమస్య మళ్లీ ఉత్పన్నం కాకుండా, యాజమాన్యాలకు ఇబ్బంది లేకుండా కమిటీ సలహాలు ఇస్తుందని అన్నారు.


**మా కష్టాలు అర్థం చేసుకున్నారు**

మా కష్టాలు అర్థం చేసుకున్నారు. పాత ప్రభుత్వం పాపాలు నెత్తినపడ్డా కూడా.. ప్రభుత్వం మాపై దయ చూపింది. రూ.600 కోట్లు విడుదల చేస్తామన్నందుకు ధన్యవాదాలు. ప్రభుత్వ నిర్ణయంతో ప్రైవేటు కాలేజీల అధ్యాపకులు, సిబ్బంది కూడా దసరా పండగను సంతోషంగా జరుపుకొంటారు. సమ్మె విరమిస్తున్నాం. ప్రభుత్వానికి సహకరిస్తాం.

# మోదీ పుట్టినరోజున బిహార్‌లో చలో జీతే హై చిత్ర ప్రదర్శన

ప్రధాని బాల్యానికి చెందిన వాస్తవచిత్రం. పేదరికాన్ని ఆయన చూశారు. తన తల్లి వేరేవాళ్ల ఇళ్లలో పాత్రలు తోమడం, ఎంతో కష్టపడటం చూశారు. పేద ప్రజల బాధలేమిటో ఆయనకు బాగా తెలుసు' అని నిత్యానంద రాయ్ చెప్పారు. హిందీలో రూపొందించిన 'చలో జీతే హై' షార్ట్ ఫిల్మ్‌కు మంగేష్ హడవాలే దర్శకత్వం వహించారు. మహావీర్ జైన్, భూషణ్ కుమార్ నిర్మించారు. ఈ చిత్రం 2018 జూలై 11న విడుదలైంది. బెస్ట్ నాన్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరిలో జాతీయ అవార్డును కూడా గెలుచుకుంది.

# మోదీపై సీఎం ప్రశంసలు



చెప్పారు. కృష్ణుడు మఖాన్‌చోర్ అయితే మోదీ 'మన్ కీ చోర్' అని పోలిక తెచ్చారు. ఓట్లు చోరీ చేయాల్సిన అవసరం మోదీకి లేదన్నారు. అధికారం కోల్పోయి, ఇప్పుడు ఎన్నికలను ఎదుర్కొనేందుకు భయపడుతున్న పార్టీలే మోదీపై ఆరోపణలకు దిగుతున్నాయని ఎద్దేవా చేశారు.ప్రధానమంత్రి మోదీ తన నాయకత్వం ద్వారా దేశానికి కొత్త శక్తిని నింపారని, అమెరికా వంటి దేశాలు కూడా భారత్‌కు సెల్యూట్ చేస్తున్నాయని రేఖా గుప్తా అన్నారు. ప్రధాని ఒక ముని అని, తన జీవితాన్ని దేశ సేవకే అంకితం చేశారని, తన కుటుంబానికి ఏనాడూ లబ్ధి చేకూర్చలేదని చెప్పారు. ఆయన (రాహుల్) తన బావమరిదికి భూములిచ్చారని, సోదరికి పోస్ట్ ఇచ్చారని, తల్లిని ప్రధాని అభ్యర్థిని చేశారని, అయితే ఆయన ఏమి చేస్తున్నారో మాత్రం ఎవరికీ అర్థం కాదని అన్నారు. దేశ పురోభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రధానిని నిందిస్తున్నారని తప్పుపట్టారు.

# బతుకమ్మ షార్ట్ ఫిల్మ్ పోటీలు..

మహిళలు సందడిగా చేసుకుంటారు. బతుకమ్మ పండుగ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని యువ సృజనశీలురకు పట్టం కట్టేందుకు తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ పేరిట షార్ట్ ఫిలిమ్స్ పోటీలు నిర్వహిస్తోంది. మూడు నిమిషాలు, ఐదు నిమిషాల్లోపు నిడివి కలిగిన రెండు కేటగిరీల్లో షార్ట్ ఫిలిమ్స్‌కు పంపించాలని ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (%జవీ =వఖుత్‌ష్ట్ర =వ౹౹౹ఎ%) ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమం(మహిళలకు ఉచిత బస్సు, మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ తదితరాలు), తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పండుగలు, కళారూపాలపై షార్ట్ ఫిలిమ్స్, పాటల పోటీలను పంపించాలని సూచించారు దిల్ రాజు.

సెప్టెంబరు 30వ తేదీలోపు ఎంట్రీలను పంపించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నిర్దేశిత గడువులోగా అందిన ఎంట్రీలను నిపుణులతో కూడిన జ్యూరీ సభ్యులు వీక్షించి ఎంపిక చేస్తారని దిల్ రాజు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే వారికి భవిష్యత్తులోనూ అనేక రకాలుగా ప్రోత్సహం ఇస్తామని చెప్పుకొచ్చారు. ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను ఇవాళ(మంగళవారం) విడుదల చేశారు ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు.

# పశుపోషకులు వ్యాధుల అప్రమత్తంగా ఉండాలి.. పశువైద్యాధికారి సుధాకర్

**నమస్తే హైదరాబాద్ :** మండలంలోని పోకూరు గ్రామములో గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమము మంగళవారం జరిగి%శీ%ది .ఈవ్యాధి వైరస్ వలన వచ్చే అంటు వ్యాధి వ్యాధి సోకిన పశువులు మేత మేయకుండా నోటిలో, గిట్టలలో పుండ్లు ఏర్పడి నడవలేకపోవడం, పాలు తగ్గిపోవడం, గేదేలు పునరుత్పత్తి తగ్గిపోవడం రైతు ఆర్థికంగా నష్ట పోతారని, ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు సార్లు ఉచితంగా అందిస్తుందన్నారు.ఈ అవకాశాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యులు డాక్టర్ యస్. సుధాకర్ కోరారు.పశు గ్రాసం సాగు చేసుకొనేవాళ్ళు 75% రాయితీ తో సి ఎస్ హెచ్ ఎం ఎఫ్ 24 వెరైటీ హైబ్రిడ్ జొన్న విత్తనాలు పశు వైద్య కేంద్రం, అన్నీ రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని, ఆధార్ కార్డు, పొలం పాస్ బుక్ తో పశు వైద్య సిబ్బందిని కలవాలని పోకూరు గ్రామ నాయకులు సోమినేని తిరుమలరావు పశు పోషకులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బందిఅశోక్,చౌడయ్య,చైతన్య, వెంకటరావు, దినేష్, మనోహర్, మహిత, మౌనిక పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో రెండు భవనాలను సీజ్ చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు







**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** అనుమతులకు విరుద్ధంగా చేపట్టిన రెండు అక్రమ నిర్మాణాలు శేరిలింగంపల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మంగళవారం సీజ్ చేశారు. సర్కిల్ పరిధిలోని శ్రీరామ్ నగర్ బీ, సీ బ్లాక్ లలో కొనసాగుతున్న సదరు అక్రమ నిర్మాణాలను డీసీ ప్రశాంతి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకట రమణ సిబ్బందితో కలిసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనుమతులకు విరుద్ధంగా చేపట్టే నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతుల ప్రకారమే నిర్మాణాలు చేపట్టి టౌన్ ప్లానింగ్ అధికారులకు సహకరించాలన్నారు.

# రాయదుర్గంలో పాస్ పోర్ట్ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి సుధీర్ బాబు



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** రాయదుర్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన పాస్ పోర్ట్ సేవా కేంద్రాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గౌరవ తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ,ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ,డాక్టర్ కే జై శ్రీనివాస జాయింట్ సెక్రటరీ ,సిపిఓ,రీజినల్ పాస్ పోర్ట్ ఆఫీసర్ స్నేహజ ,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి లతో కలిసి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుదీర్ బాబు మాట్లాడుతూ నగరం నలువైపులా వేగంగా అభివృద్ధి చెందుతుందని, రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు మరింత మెరుగైన సేవలు అందాలంటే మరో పాస్‌పోర్ట్ సేవా కేంద్రం అవసరమని ఆయన వివరించారు. ఏటా దేశవ్యాప్తంగా సగటున కొత్త పాస్‌పోర్ట్ కోసం కోటి మందికి పైగా దరఖాస్తు చేసుకుంటున్నారని, ఇందులో తెలంగాణ వాటా సుమారు 11 లక్షల వరకు ఉంటుందన్నారు.గతంలో పాస్‌పోర్ట్ కోసం నెలల కొద్దీ నిరీక్షించాల్సి వచ్చేదని, ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ ప్రక్రియను కేవలం మూడు రోజుల్లోనే పూర్తి చేస్తూ తెలంగాణ పోలీసులు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్న రన్నారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఈ కొత్త పాస్ పోర్ట్ సేవా కేంద్రం నగర ప్రజలకు, ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు, విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అనురాగ్ విశ్వవిద్యాలయం నందు వి.ఎల్.ఎస్.ఐ. వోయజ్ 2కే25 కార్యక్రమం



**పోచారం సెప్టెంబర్ 16 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, పోచారం మున్సిపల్ పరిధిలోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఈ సీఈ విభాగం వి.ఎల్.ఎస్.ఐ క్లబ్ ఆధ్వర్యంలో భవిష్యత్తు వి.ఎల్.ఎస్.ఐ ఉద్యోగ అవకాశాలపై అవగాహన కార్యక్రమం వి.ఎల్.ఎస్.ఐ. వోయజ్ 2%ఖ%25 నిర్వహించారు.
డా. వి.విజయకుమార్, డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్,
ఈసీఈ విభాగాధిపతి డా. హరికృష్ణ కమతం కలిసి ప్రారంభించారు.
ఈ కార్యక్రమానిలో బెంగళూరు పరిశ్రమ అయిన సిలికాన్ మెటా సిస్టమ్స్ నుండి శ్రీ బి. రవి కుమార్ బాలిరెడ్డి , ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ.ఈ.ఈ మరియు ఈ.సీ.ఈ విద్యార్థులకు భవిష్యత్తు లో వి.ఎల్.ఎస్.ఐ సాంకేతికత నందు ఉద్యోగ అవకాశాలు, నైపుణ్యం పెరుగుదలకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు వి.ఎల్.ఎస్.ఐ డిజైన్ పరీక్ష నిర్వహించగా అంతర్గత ఉపాధ్యాయులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.
ఈ కార్యక్రమంలో కార్యక్రమ సమన్వయకర్త డా.పి.రామకృష్ణ , ఎస్.అమృత, విద్యార్థి సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు .

# పీజేఆర్ నగర్, ఎల్లమ్మబండ లో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్






**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** ఆల్విన్ కాలనీ 124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎల్లమ్మబండ, పీజేఆర్ నగర్ కాలనీలలో డ్రైనేజీ మరియు పారిశుద్యనికి సంబంధించిన సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ కాలనీలలో పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో ప్రధానంగా ఉన్న డ్రైనేజ్ సమస్యను అతిత్వరలో పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కాలనీ లోని డ్రైనేజ్ లైన్స్ కు సంబంధించి అవసరమైన బడ్జెట్ ను ఎస్టీమేషన్ వేసి ఇవ్వాలని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి ఆదేశించారు. కాలనీలో పారిశుధ్య సమస్య ఎక్కువగా ఉందని, చెత్తను రోడ్ల మీద లేదా బిల్డింగ్ ల మధ్యలో వేయడం వల్ల మీరు,మీ పిల్లలు రోగాల బారిన పడే అవకాశం ఉంది కాబట్టి మీరందరు మీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని, తడిచెత్త మరియు పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని, చెత్తను నాలాలలో గాని, రోడ్లమీద గాని, చెరువులలో గాని వేయవొద్దని ప్రజలను కోరారు. జి.ఎచ్.ఎం.సి సిబ్బంది మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి చెత్తను రోడ్లమీద వేయకుండా ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. అలాగే మీ ఇంటికి వచ్చి సేవలందించే పారిశుధ్య, ఎంటమాలజి మరియు వైద్య శాఖలకు సంబంధించిన సిబ్బందికి ప్రజలందరూ సహకరించి వారి సూచనలు పాటిస్తూ రోగాలకు దూరంగా ఉండాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జి.రవి, సిహెచ్.భాస్కర్, గుడ్ల శ్రీనివాస్, మహేష్, బషీర్, సుధాకర్, వెంకట్, చంద్రయ్య, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఎఫ్ సి సమస్త నిర్మిస్తున్న ప్రహరీ గోడను నిలిపివేయాలని సమస్త జీవంతో చర్చించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

– టి ఎస్ ఐ ఐ సి వారు స్థలాన్ని స్వాధీనం చేసుకొని ప్రజా ఉపయోగ కోసం వినియోగించాలని విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించిన ఎంపీ ఈటల





**ఉప్పల్, సెప్టెంబర్ 16 ( నమస్తే హైదరాబాద్):**మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్ కాలనీ, మల్లాపూర్ గ్రామం సర్వే నెం 43, 44, 45 లోని స్థలానికి సంబంధించి ఎన్ ఎఫ్ సి కంపెనీ వారు గతంలో వారు నిర్మించిన ప్రహరీ గోడను కూల్చి, టి ఎస్ ఐ ఐ సిమౌలాలి కీ సంబంధించిన మల్లాపూర్ గ్రామా సర్వే నెం 43, 44, 45 లో ఖాళీ స్థలములో కొత్తగా ప్రహరీ గోడను నిర్మిస్తున్నారు.

నిర్మిస్తున్న ప్రహరీ నిర్మాణపు పనులను నిలువరించి, టి ఎస్ ఐ ఐ సి ఖాళి స్థలాన్ని ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకొని స్థానిక అవసరాల కొరకు స్థానిక కాలనీ వాసులకు ఉపయోగపడే విధంగా అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్ ఎఫ్ సి కంపెనీ డిప్యూటీ జీఎం శ్రీధర్ రావు, ,కుషాయిగూడ ఏసిపి వెంకటరెడ్డి తో సదరు స్థల విషయమై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్చించారు.నెహ్రూ నగర్ మెయిన్ రోడ్డు పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ఎన్ ఎఫ్ సి వారు అక్రమంగా నిర్మిస్తున్న ప్రహరీ గోడ ను ఆపాలని అందరినీ కలిసి సమస్యను వివరించారు .ఈ విషయంలో ఎంపీ సానుకూలంగా స్పందించి సహకరిస్తానని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ , బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సాయి జేన్ శేఖర్, నెహ్రు నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.మంగళవారం పాపిరెడ్డి నగర్ లో వివిధ సమస్యలపై ఆయన పర్యటించారు.అనంతరం డివిజన్ లోని పాపిరెడ్డి నగర్ లో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రోడ్డుకు అడ్డుగా ఉన్నఅరువులను, ర్యాంపులను తొలగించి రోడ్డు వెడల్పు కోసం స్థానిక ప్రజలు అధికారులకు, కాంట్రాక్టర్లకు సహకరించాలని సూచించారు.

# మతిస్థిమితం లేని బాలుడు మిస్సింగ్



**ఘట్కేసర్ సెప్టెంబర్ 16 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ పోలీస్స్టేషన్లో మతిస్థిమితం లేని బాలుడు మిస్సింగ్ కేసు నమోదు చేయబడింది. వివరాల్లోకెళ్తే బిసెంబర్ సైని ఐదు సంవత్సరాల క్రితం కుటుంబంతో కలిసి బీహార్ నుండి హైదరాబాద్ కి పని కోసం వలస వచ్చి అదిలాబాద్ రామిరెడ్డి పొలంలో పనిచేస్తున్నాడు, సాజన్ కుమార్ (17) తండ్రితో పాటు గడ్డి కోసేపట్లో సహకరిగా ఉంటున్నాడు, తనకు మతిస్థిమితం సరిగ్గా లేదు, 8 సెప్టెంబర్ 25 సాయంత్రం నాలుగు గంటల పది నిమిషాలకు ఎవరికి సమాచారం ఇవ్వకుండా ఇంట్లోంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు, చుట్టుపక్కల వెతికిన ఎటువంటి ఆచూకీ తెలియ రాలేదు, సాజన్ ఎత్తు 5.2 అంగుళాలు, కంప్లెక్షన్ ఫెయిర్ గా ఉంటాడు, తప్పిపోయిన సమయంలో తెల్ల చొక్కా మరియు నల్ల జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడు, ఎవరికైనా ఈ బాలుడి ఆచూకీ తెలిసిన 9123428561 పిల్లాడి తండ్రి నెంబరు, లేదా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ కి తెలపగలరని ఎస్ హెచ్ ఓ బాలస్వామి అన్నారు. మిస్సింగ్ కేసు నమోదు చేసి, విచారణ జరుగుతుందని తెలిపారు.

# రామంతపూర్ లో ఘనంగా కార్యశాల కార్యక్రమం

– డివిజన్ బిజెపి అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్త ఆధ్వర్యంలో





**ఉప్పల్, సెప్టెంబర్ 16 ( నమస్తే హైదరాబాద్):** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ చేపట్టిన సేవ పక్షం, తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమం లో భాగంగా 17 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 2 వరకు చేయనున్నా కార్యక్రమాలకు సంబందించి

సోమవారం రాత్రి రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో కార్యశాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా సేవాపక్షం కో-కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రామంతపూర్ డివిజన్ సేవాపక్షం కన్వీనర్ దర్శనల సుధాకర్, కో- కన్వీనర్లు పలుగుల అంజయ్య పటేల్, శైలేందర్ లు పాల్గొన్నారు. నరేంద్ర మోడీ జన్మదినోత్సవం ఘనంగా నిర్వహించి ఈ సందర్భంగా నిర్వహించే తెలంగాణ విమోచన దినోత్సవం కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముత్తినేని జగదీష్ , రేవు నరసింహ కురుమ, తాళ్ల బాలకృష్ణ గౌడ్, మోహన్ కృష్ణ, కొంపల్లి ఉపేందర్,శాగా రవి, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి,తమ్మలి రవి, నారాయణ దాస్, కల్మకల లింగం, పర్వతాలు, సిహెచ్. రాములు, పడిగం నాగేష్, వెంపటి రామ్ రాజ్,వి.సురేష్ మల్లేష్ యాదవ్, పూనం బై,రమేష్, మహిళా నాయకురాలు తాళ్ల మంగ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ చేయమని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన రైతులు



**ఘట్కేసర్ సెప్టెంబర్ 16 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎన్నికలలో హామీ ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీని ఘట్కేసర్ మండల రైతులకు చేయాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన ఘట్కేసర్ మండల రైతులు. రేసు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేసే వరకు ఈ పోరాటం ఆగదని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గౌరీ శంకర్, రేసు లక్ష్మారెడ్డి, కొమ్మిడి మహిపాల్ రెడ్డి, స్రవంతి కృష్ణ రెడ్డి, సింగిరెడ్డి సాయి రెడ్డి, అర్ధ బుచ్చిరెడ్డి,స్టీఫెన్ , సురేందర్ రెడ్డి, వై సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర కాలనీ లో విస్తృతం గా పర్యటించిన రజిత పరమేశ్వర్ రెడ్డి

-అభివృద్ధి పనులతో కాలనీలలో సమస్యల పరిష్కారం

-ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, సెప్టెంబర్ 16 ( నమస్తే హైదరాబాద్):** అభివృద్ధి పనులతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలలో సమస్యలను పరిష్కరిస్తున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. మంగళవారం ఉప్పల్ డివిజన్లోని వెంకటేశ్వర కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కాలనీ లో పర్యటించి సమస్యలు తెలుసుకున్న రజిత పరమేశ్వర్ రెడ్డి వెంకటేశ్వర కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి కాలనీలో ఎదుర్కొంటున్నా ప్రధాన సమస్యలు తీసుకువచ్చారు.కాలనీలోఅండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణం పనులు రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. అతిత్వరలో వెంకటేశ్వర కాలనీలో మిగిలిన సీసీ రోడ్లు నిర్మాణం పనులను పూర్తి చేస్తామని రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో జలమండలి మేనేజర్ సత్యనారాయణ ,వెంకటేశ్వర కాలనీ ఆధ్యక్షులు ఏసోజు నరసింహ చారి ,బాకారం లక్ష్మణ్ ,సల్ల ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, చంద్రశేఖర్, అన్నపురెడ్డి అపూర్ణ ,సోమయ్య, పేరయ్య, రవీందర్ , శ్రీనివాసరావు, బాబీ,ముకుంద, కే వెంకటేష్ గౌడ్, స్వామి,వెంకటేష్ యాదవ్, వెంకటరమణ రెడ్డి ఆర్ సురేష్, పాల్గొన్నారు.

# డిజిపి హరీష్ కుమార్ గుప్తాను కలిసిన ఎస్పీ



**నమస్తే హైదరాబాద్):** జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఉ వా వం ేపా శ్వర్ మంగళవారం రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ను కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఎస్పీ కు సూచించారు. శాంతిభద్రతలపరంగా ఏ సమస్య ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు.

# యూరియా వినియోగం పై అవగాహన సదస్సు



**నమస్తే హైదరాబాద్):** మండలం లోని శాఖవరం రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి కెవి శేషారెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం జరిగింది. రైతులు ఉద్దేశిస్తూ పంట యాజమాన్య పద్ధతులపై సూచనలను తెలియజేశారు. యూరియా వినియోగం పై అవగాహన కలిగించారు. మండల కార్యాలయంలో రెవెన్యూ ,వ్యవసాయ సిబ్బందికి కౌలు రైతు కార్డు జారీలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వం వారు కౌలు రైతుల కొరకు ప్రవేశపెట్టిన పథకాలు ప్రయోజనాలకు కౌలు రైతు కార్డు ఒక్కటే ప్రమాణికం అని తెలియజేశారు. మండలంలోని అర్హులైన ప్రతి కౌలు రైతుకి కౌలు కార్డు ఇవ్వాల్సిందిగా సిబ్బందికి సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దారు మండలంలోని విఆర్ఓలు రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# 7వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష



**ఘట్కేసర్ సెప్టెంబర్ 16 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం ఎదుట రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో 7వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష.

ఈ రిలే నిరాహార దీక్షలో వేముల సాయి గౌడ్, ఒక్క రవీందర్ రెడ్డి, కట్ట ఉపేందర్ రెడ్డి, చింతల భాస్కర్ రెడ్డి, భోనకుర్తి అర్జున్, చామకూర సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సభకు సంఘీభావంగా రేసు లక్ష్మారెడ్డి, మహిపాల్ రెడ్డి, స్రవంతి కృష్ణ రెడ్డి, ధర్మ రెడ్డి, దామోదర్ రెడ్డి, సంజీవ రెడ్డి, ఎరుకల సుధాకర్, వై సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ఎమ్మెల్యేకు శ్రీ శ్రీశైలం మల్లికార్జున భ్రమరాంబిక స్వామి మహా ప్రసాదాన్ని అందజేసిన పిల్లి నాగరాజు



**ఉప్పల్, సెప్టెంబర్ 16 ( నమస్తే హైదరాబాద్):** ఆస్ట్రేలియా పర్యటన ముగించుకొని స్వదేశానికి విచ్చేసిన ఉప్పల్ అభివృద్ధి ప్రదాత, ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని డాక్టర్ ఏఎస్ రావు నగర్ కార్యాలయంలో మంగళవారం ఉప్పల్ డివిజన్ సీనియర్ బిఆర్ఎస్ నాయకులు పిల్లి నాగరాజు మర్యాదపూర్వంకంగా కలిసి శ్రీ శ్రీశైలం మల్లికార్జున బ్రమరాంబిక స్వామి వారి మహా ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పై అవగాహన సదస్సు




**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మండల కేంద్రంలో లో గల పెన్షనర్ భవనము లో ఎంఎస్ఎంఈ మరియు గూగుల్, ఏషియా ఫౌండేషన్ వారి సహకారంతో స్థానిక పెన్షన్ల భవనము లో కిరాణం అసోసియేషన్ వారికి జరిగిన అవగహన సదస్సు లో ఎస్సై సి హెచ్ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ళు చేసే మోసల కు బలి కాకుండా వుండాలని ఆర్థిక లావాదేవీల పట్ల జాగ్రత్త లు తీసుకోవాలని, నకిలీ మేసేజ్ లు , ఫ్రాంక్ కాల్స్ , అపరిచిత వక్తుల తో దూరంగా వుండాలని అన్నారు. కార్యక్రమంలో యెఫ్ మ్ సీ రాష్ట్ర కో ఆర్డినేటర్ మూజిబ్, ట్రైనర్ రాము, కొండారెడ్డి, పోరెళ్ల విప్లవ కుమార్, పోరేళ్ల లక్ష్మయ్య కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు గుండా భాస్కర్, బుద్ధ రామకృష్ణ సోమ ప్రసాద్ సెక్రటరీ ఉపేందర్ చైన్ శ్రీనువ్యాపారులు, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు కిస్టునాయక్, నరేష్, రాము లక్షణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఎఫ్.ఆర్టీ.ఐ. ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు గా సుధాకర్

**నమస్తే హైదరాబాద్):** ఏపీ ఎఫ్.ఆర్టీ.ఐ. ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు గా సుధాకర్ ఎఫ్ఆర్టీఐలో విస్తరిస్తున్న ఎంప్లాయిస్ ఆర్టీఐలు పెట్టే హక్కు ఇచ్చిన రాజ్యాంగం ఫోరమ్ ఫర్ ఆర్టీఐ ఎంప్లాయిస్ యూనియన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా మండ్యమ సుధాకర్(తిరుపతి) ను జాతీయు అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ నియమించారు.మంగళవారం అమరావతి కార్యాలయం లో విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులతో చర్చలు జరిపారు. సుధాకర్ పేరును రాష్ట్ర అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఆమోదించటంతో ఆ పేరును ప్రత్తిపాటి ఖరారు చేశారు. విజయవాడలో గత వారం జరిగిన విద్యుత్ ఉద్యోగుల ఉద్యమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దయానంద్ ఆధ్వర్యంలో చర్చలు జరగాయి. సమస్యల పరిష్కారానికి సిఎస్ హామీ ఇచ్చారని ప్రత్తిపాటి తెలిపారు.సమాచార హక్కు చట్టం, హ్యూమన్ రైట్స్

6లో

# ప్రజా సమస్యల పరిష్కారమే "బస్తీ బాట" ప్రధమ ధ్యేయం : నెమలి అనిల్ కుమార్

## -బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా స్వామి వివేకానంద నగర్ కాలనీ లో పర్యటన





**ఉప్పల్, సెప్టెంబర్ 16 ( నమస్తే హైదరాబాద్):** బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ లోని స్వామి వివేకానంద నగర్ కాలనీ లో కాలనీ అధ్యక్షులు నెమలి రవి కుమార్ తో కలిసి గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఉన్నతాధికారులతో కలిసి కాలనీలో పర్యటించడం జరిగింది. కాలనీలో ఉన్న ప్రధాన సమస్యల గురించి తెలుసుకుని వివిధ శాఖల అధికారులకు వినతి పత్రాలని అందజేయడం జరిగింది.మన కాలనీ మన పరిశుభ్రత " మీద కాలనీ వాసులకు అవగాహనతో పాటు చెత్త నివారణకు కెమెరా మరియు స్పీకర్లు ఏర్పాటు,మనం నివసించే కాలనీలోని పరిసరాల పట్ల పరిశుభ్రంగా ఉండేలా చూసుకొనే బాధ్యత మనదేన ని నెమలి అనిల్ కుమార్ అన్నారు. అలాగే బహిరంగంగా చెత్త వేయడాన్ని నివారించడానికి కెమెరాలను స్పీకర్ లను కాలనీ అసోసియేషన్ కు అందచేశారు.

ఋ-నూతన ట్రాన్స్ఫార్మర్ ఫ్యూజ్ బాక్స్ ఏర్పాటు

రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఉన్న గత కొన్ని సంవత్సరాల నుండి ఇబ్బంది గా ఉన్న ట్రాన్స్ఫార్మర్ ఫ్యూజ్ బాక్స్ ను తొలగించి నూతన ఫ్యూజ్ బాక్స్ ను విద్యుత్ శాఖ అధికారుల సహకారం తో ఏర్పాటు చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ విద్యుత్ శాఖ ఏఈ. నాగరాజ్ , జిహెచ్ఎంసి శానిటరీ ఇన్స్పెక్టర్ సుదర్శన్ ,కాలనీ వాసులు పైళ్ల శ్రీనివాస్ ,అనిల్ జైన్ ,యాదగిరి ,శ్రీనివాస్ రెడ్డి ,నాగరాజ్ ,రాజేష్ ,రాము విద్యుత్, జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్ లోని పలు కాలనీ లలో విస్తృతంగా పర్యటించిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

## -56 లక్షల వ్యయం తో చేపడుతున్న అభివృధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల





**ఉప్పల్, సెప్టెంబర్ 16 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ సాయిరాం నగర్ కాలనీలో సీవరేజ్ పైప్ లైన్, బీరప్ప గడ్డలో స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యవేక్షించారు.అనంతరం కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్లో దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతూ ముందుకు సాగుతున్నామని సివరేజ్, స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ల నిర్మాణం తర్వాత సిసి రోడ్ల నిర్మాణం చేపడతామని అన్నారు. పనులు జరిగే సమయాన ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని జిహెచ్ఎంసి అధికారులు నిరంతరం పనులు పర్యవేక్షించాలని,

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో చిలుక నగర్ డివిజన్ కి పెద్ద ఎత్తున నిధుల సేకరణలో సహకరించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కోకొండ జగన్, బింగి శ్రీనివాస్ ,సాయి రామ్ నగర్ కాలనీ సెక్రటరీ సాబేర్ పాషా, రవీంద్రరెడ్డి ,నంద గోపాల్,ప్రకాష్, బస్తీ వాసులు ఇంద్రసేనారెడ్డి, ఆనంద్, సత్యనారాయణ, మైసాలు బస్తీ మహిళలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం ప్రభుత్వం మరిచిపోయింది: గౌటి రామకృష్ణ

**అండగా ఉంటామని చెప్పడం తప్ప ఎక్కడ అండగా ఉన్నారో చూపించండి**

**ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కూడా జర్నలిస్టులకు అందని మొత్తం సహాయం**

**జర్నలిస్టుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి ఆదుకొనే దిక్కేలేదు**

**2సంవత్సరాలు కావస్తున్న అక్రిడేషన్ ఇవ్వలేదు, ఏంప్యానల్ చేయలేదు**

**అవార్డులు కాదు సమయానికి ఆర్థికంగా ఆదుకోండి చాలు**

**జర్నలిస్టులపై దాడులు చేసిన పట్టించుకోని పోలీసులు, ప్రజాప్రతినిధులు**

**జర్నలిస్టుల పై దాడి చేసిన వాళ్ళని రక్షిస్తున్న పోలీసులు, తిరిగి జర్నలిస్టులపై తప్పుడు కేసులు పెడుతున్నా వైనం**



**హైదరాబాద్ (నమస్తే హైదరాబాద్):** జర్నలిస్టుల సమస్యలను తీర్చడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ పేర్కొన్నారు. సమాచారం శాఖామంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న అక్రిడేషన్ కార్డు ఇవ్వాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదన్నారు. చిన్న పత్రికలు ఏంప్యానల్ మెంట్ కోసం కేసీఆర్ ప్రభుత్వం నుంచి వేచి చూస్తున్నాయని మరి వాటిని ఎందుకు ఎంప్యానెల్ చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వ పాలన విధానాలనే రేవంత్ ప్రభుత్వం కూడా అనుసరిస్తుందని అందులో ఎలాంటి మార్పు లేదని పేర్కొన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో అక్రిడేషన్ కార్డుల జారీలో భారీగా అవకతవకలు జరిగాయని వాటిని సరి చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రెండు సంవత్సరాలు కూడా సరిపోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. జర్నలిస్టులపై దాడులు చేసి తిరిగి వాళ్లపైన తప్పుడు కేసులు పెడుతుంటే పోలీసులు దాడి చేసిన వాళ్లకే సహాయం అందిస్తూ రిపోర్టర్లను శత్రువులుగా చూస్తున్నారన్నారు. జీతభత్యాలు దేవుడెరుగు అది వచ్చింది లేదు పోయేది లేదు దానికోసం కాలక్షేపం తప్ప జర్నలిస్టులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడంలో కేసీఆర్ సర్కారును మరిపిస్తున్నారని అదే కాకుండా ప్రభుత్వ అధికారుల అవినీతిని వెలికితీస్తున్న జర్నలిస్టులను టార్గెట్ చేయడం ఎంతవరకు సమంజమసం అన్నారు. అధికారుల అవినీతిని, నిర్లక్ష్యాన్ని, బాధ్యతారాహిత్యాన్ని బయటకి తీయడం వల్లనే ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ విధానాలు ప్రజలలోకి వెళతాయని ఈ చిన్నపాటి విషయాన్ని కూడా ఎమ్మెల్యేల నుండి ముఖ్యమంత్రి స్థాయి వరకు మరిచిపోవడం బాధాకరమన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఇటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అటు మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పదేపదే అనడం తప్ప వాళ్ల కోసం చేసింది శూన్యమన్నారు. మాటలు ఎన్నైనా చెప్పవచ్చుని వాటిని అమలుపరచడం చేసినప్పుడే చెప్పిన మాటలకు సార్ధకత ఉంటుందన్నారు. జీవో ల ప్రకారం ఉన్న జర్నలిస్టులకు అక్రిడేషన్లు కార్డులు ఇస్తే అదే అవార్డులు ఇచ్చినంత గొప్ప అని ఇక అవార్డులు ఇచ్చిన జర్నలిస్టులకు ఒరిగింది ఏమీ లేదన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రిపాలైన జర్నలిస్టులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పూర్తిస్థాయిలో బిల్లు చెల్లిస్తే అదే వాళ్లకు పెద్ద అవార్డు అని వాళ్ళ కుటుంబాలు రోడ్డున పడకుండా ఉంటాయని తెలిపారు. అనారోగ్యాల పాలవుతున్న జర్నలిస్టులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పూర్తి మొత్తం చెల్లించి సంక్షేమం కోసం పాటు పడతామని చెబితే బాగుంటుందని ఈ సందర్భంగా సమాచారం శాఖ మంత్రికి ముఖ్యమంత్రి కి గౌటి రామకృష్ణ సూచించారు. ఇప్పటికైన రేవంత్ సర్కార్ స్పందించి జర్నలిస్టులపై మాటిమాటికి ప్రకటన చేయడం కాకుండా వాటిని అమలు చేయడం చేస్తే బాగుంటుందని కోరారు.

# రోడ్డు మరమత్తు పనులను పూర్తి చేయించిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,సెప్టెంబర్ 16 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ డివిజన్ వాసవి నగర్, వెంకట్ రెడ్డి నగర్, కామాక్షి పురం లైన్ లో రోడ్ల మరమ్మతు పనులను వేగవంతంగా ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పూర్తి చేయించారు.కాలనీ వాసుల ఫిర్యాదు తో రానున్న బతుకమ్మ దసరాలి పండుగను దృష్టిలో పెట్టుకొని సమంధిత అధికారుల తో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ చేవెళ్లి, కాలనీ వాసులు, శ్రీను,రాజేష్,రాధా, మంగళమ్మ,శివ,జెశ్వంత్,నాని, సాయి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్, నేతలు




**ఉప్పల్, సెప్టెంబర్ 16 ( నమస్తే హైదరాబాద్ ):** మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ని ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించి ఉప్పల్ డివిజన్ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చి వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు తీగ విట్టల్ రావు ముదిరాజ్ , కోశాధికారి దువ్వల రమేశ్ , సాయి వెంకట్ ముదిరాజ్ గ , తీగల భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

# పీర్జాదిగూడలో పేదల ఇండ్లపై బుల్డోజర్

**కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోసిన బాధితులు**

**తమ ఇల్లు కూలిస్తే చస్తామంటూ.. పెట్రోల్ పోసుకున్న యువకుడు..**

**అధికార పార్టీ నాయకులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని బాధితుల అరోపన..**



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ సర్వే నెం 199 వీకర్ సెక్షన్ కాలనీ లో రెవెన్యూ సిబ్బంది అక్రమ నిర్మాణం పేరిట చేపట్టిన పేదల ఇండ్ల కూల్చివేతలు ఉద్రిక్తతకు దారితీసింది. గత 25 ఏండ్ల గా ఇక్కడే నివాసం ఉంటున్నామని మాకు ఈ చిన్నపాటి రేకుల ఇల్లే జీవనాధారం%ా% ఆటో నడిపించుకుంటూ, కూలి పని చేసుకుని కాలం వెళ్లదీస్తున్నాం. మా ఇంటిని కూల్చొదంటూ బాధితురాలు ఇశ్రత్ బేగం,మొహమ్మద్ గౌస్ ల కుమారుడు షానవాజ్ పెట్రోల్ పోసుకొని చస్తామంటూ హెచ్చరించారు. స్థానిక అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు మావద్ద డబ్బులు డిమాండ్ చేశారని మాకు అంత స్తొమత లేదని కాళ్ళు పట్టుకున్న కనికరించలేదని బాధితులు ఆరోపించారు. డిమాండ్ చేసిన డబ్బులు ఇవ్వలేదన్న కారణంతో మాపై కుట్రపూరితంగా తప్పుడు సమాచారం ఇచ్చి మేడిపల్లి మండల రెవిన్యూ అధికారులను ఉసిగొల్పి నిల్వ నీడ లేకుండా చేయడం దుర్మార్గంమని వాపోయారు. పేదవారిపైనే మీ ప్రతాపమా అంటూ తమకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# మేడిపల్లిలో వ్యభిచారం నిర్వహిస్తున్న నిర్వాహకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు..



**మేడిపల్లి, సెప్టెంబర్ 16 (నమస్తే హైదరాబాద్):** మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ద్వారకానగర్లో ఉండే స్వప్న బ్యూటీషియన్ గా పనిచేస్తోంది. భర్త చనిపోయి ఆర్థిక ఇబ్బందులతో ఈజీ మనీ కోసం తెలిసినవారు నవీన్, అశోక్ తో కలిసి ఏపీ యువతులను రప్పించి వ్యభిచార గృహం నిర్వహిస్తోందని పోలీసులు గుర్తించారు. పక్కా సమాచారంతో ఎస్సై నర్సింగ్రావు సిబ్బందితో కలిసి దాడి చేసి ఇద్దరు యువతులు, ఓ విటుడు, నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. 3 సెల్ఫోన్లు, రూ. 1200 స్వాధీనం చేసుకున్నారు.

# రైతుకు పంట పిచికారీ డ్రోన్ పంపిణీ.!!




**నమస్తే హైదరాబాద్ :** మండల కేంద్రమైన పెద్దవడుగూరు వ్యవసాయ కార్యాలయం వద్ద రైతుకు పంట పిచికారీ డ్రోన్ ద్వారా రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని తెదేపా నాయకులు చిన్నవడుగూరు దివాకర్ రెడ్డి గంగరాజు నాగేశ్వర్రెడ్డి, తాసిల్దార్ ఉషారాణి వ్యవసాయ అధికారి మునికృష్ణ రైతుకు డ్రోన్ పంపిణీ చేశారు
ఈ సందర్భంగా చిన్నవడుగూరు దివాకర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, రైతుల అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ డ్రోన్ వ్యవసాయ రంగంలో రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

అలాగే పంటలకు పురుగుమందులు పిచికారీ సులభంగా, అతి తక్కువ సమయంలో చేసుకోవచ్చన్నారు. డ్రోన్ ద్వారా రోజుకు 25 నుంచి 30 ఎకరాల వరకు మందులను పిచికారీ చేయవచ్చునని చెప్పారు. డ్రోన్ ఖరీదు రూ.9.80 లక్షలు కాగా, ప్రభుత్వ రాయితీ రూ.7.80 లక్షలు ఉందని, రైతు వాటాగా రెండు లక్షల రూపాయలు చెల్లించాలని చెప్పారు. అనంతరం తాసిల్దార్ ఉషారాణి వ్యవసాయ అధికారి మునికృష్ణ మాట్లాడుతూ
రైతులు వ్యవసాయంలో కొత్త పుంతలు తొక్కుతున్నారని, ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేయడం మూలంగా సమయం పెట్టుబడి ఆదా అవుతుందని అన్నారు. రైతులు రైతు సేవ కేంద్రం సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డ్రోన్ వినియోగం వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించారు అలాగే రైతు తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ పంటలకు డ్రోన్ పిచాకారి కావాలంటే 7675832516 సంప్రదించాలని కోరారు కార్యక్రమంలో తెదేపా నాయకులు

# పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి: సెక్రటరీ సంపత్



**నమస్తే హైదరాబాద్ :** చల్లారెడ్డిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాలలో పారిశుధ్యం పై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు సెక్రటరీ సంపత్ మంగళవారం తెలిపారు. గ్రామాలలో పారిశుధ్యం పరంగా రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున కాలువలో పూడికతీత వంటి పనులను చేపట్టినట్లు చెప్పారు. కొత్తగా ఏర్పాటు చేసిన కరెంటు పోల్స్ కు ఎల్ఈడి బల్బులు అమరుస్తున్నట్లు సంపత్ పేర్కొన్నారు. పాలనాపరంగా ప్రజలు ఏ సమస్య ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని ఆయన తెలియజేశారు.

# బైకు స్కిడ్ అయి తలకు తీవ్ర గాయాలయి చనిపోయిన త్రినాథ్



**నమస్తే హైదరాబాద్ :** గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గ తుళ్లూరు మండలం పెద్ద పరిమి గ్రామానికి చెందిన అత్తిపట్ల త్రినాథ్ వయసు 29, మండలంలోని పెద్ద పరిమి గ్రామం నుండి గుంటూరు వస్తుండగా లాం గ్రామం వద్ద బైక్ స్కిడ్ అయి తలకు తీవ్ర గాయాలయి చనిపోయాడు ఈ వార్త విని తల్లిదండ్రులు బంధువులు స్నేహితులు శోక సముద్రంలో మునిగిపోయారు

# వాహన మిత్రలకు కూటమి ప్రభుత్వం 15000 నగదు ప్రోత్సాహం ఇవ్వటం హర్షనియం గంగారావు




**నమస్తే హైదరాబాద్ :** కూటమి ప్రభుత్వం వాహన మిత్రలకు 15000 నగదు ప్రోత్సాహం ఇవ్వటం హర్షణీయమని పెదకూరపాడు నియోజకవర్గ బెల్లంకొండ మండల తేదేపా బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు అన్నారు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగల సత్తా ఉన్న ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకుందని గంగారావు అన్నారు ఈ నగదు ప్రోత్సాహకం వాహన మిత్ర అన్నలకు ఇవ్వటం మంచి పరిమాణం అని తెలియజేశారు మునుముందు ఇంకా మంచి పనులు కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తుందని తెలిపారు

# ముఖ్యమంత్రి సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎండిఓ రాజ్యలక్ష్మి



**నమస్తే హైదరాబాద్ :** మండల పరిషత్ కార్యాలయం హాలు నందు మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా, మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎండిఓ రాజ్యలక్ష్మి తో పాటు సిబ్బంది పాల్గొన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడవద్దని, అభివృద్ధికి కావలసిన నిధులు డబుల్ ఇంజన్ సర్కార్ సమృద్ధిగా ఇస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమీక్ష సమావేశంలో తెలిపారు. జిల్లా కలెక్టర్ల ఆదేశాలతో మండల స్థాయి అధికారులు ముందుకు పోవాలని ముఖ్యమంత్రి సూచించారు. అభివృద్ధికి సంబంధించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు.

# యంగ్ స్టార్స్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ కి జాతీయ సేవ రత్న పురస్కారం



**నమస్తే హైదరాబాద్ :** అంతర్జాతీయ గుర్తింపు పొందిన మదర్ సర్వీస్ సొసైటీ వారు మూడవ వార్షికోత్సవం సందర్భంగా విజయవాడ అక్కినేని కళకేంద్రం నందు నిర్వహించిన కార్యక్రమం లో భాగంగా వేరు వేరు రాష్ట్రాలలో స్వచ్చందంగా సేవ చేయుచున్న వారికి అవార్డ్స్ అందచేయటం జరిగినది. కార్యక్రమం లో భాగంగా వినుకొండ కి చెందిన యంగ్ స్టార్స్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ కు వారు గత కొన్ని సంవత్సరాలుగా చేయుచున్న సేవలను గుర్తించి వారిని ఘనంగా సత్కరించి వారికి జాతీయ సేవ రత్న అవార్డు అందచేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన యాక్టర్ 30ఇయర్స్ ఇండస్ట్రీ పృధ్వి అతి చిన్న వయసులో వీరు చేస్తున్న సేవలని యువత ఆదర్శంగా తీసుకోని యువత అందరూ సేవ దృక్పధం కలిగి ఉండాలని అన్నారు, అనంతరం సంస్థ వ్యవస్థాపకులు మల్లది ప్రసాద్ రావు మాట్లాడుతూ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ వారు గత కొన్ని సంవత్సరములుగా విద్యార్థులకు విద్యకు అవసరమైన ఎగ్జామ్ కిట్లు, పేద పిల్లలకు చేయూత, బలహీన వర్గాల వారికి నిత్యవసర సరుకుల పంపిణీ, ఇలా పలు కార్యక్రమాలు చేస్తూ వున్నారని ఇలాంటి యువతను ప్రోత్సహించడం మనందరి బాధ్యత అని, వారి సేవలను మేము గుర్తించి వారికి అవార్డు అందించినందుకు గాను మా సంస్థ సభ్యులందరూ చాలా ఆనందంగా ఉందని ఏం ప్రసాద్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ని కొనియాడారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అనిల్ మాట్లాడుతూ మా ఫౌండేషన్ యొక్క సేవలను గుర్తించి మాకు జాతీయ సేవ రత్న అవార్డు అందించినందుకు గాను వారి సంస్థ సభ్యులకు మేము కృతజ్ఞతలు తెలుపుకుంటునమని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పృధ్వి తనయి యాక్ట్రెస్ శ్రీలు, యాక్ట్రెస్ రజిత శాండే, రిపబ్లిక్ అని పార్టీ జాతీయ అధ్యక్షులు పేరం నాగేశ్వరరావు గౌడ్,సినీ నిర్మాతలు జిలీల్, అలీ ఖాన్,రిపబ్లికన్ పార్టీ సౌత్ ఇండియా అధ్యక్షులు అయిరేని శ్రావణ కుమార్,తెలంగాణసినిమా యూనియన్ పి ఆర్ ఓ గోంగూర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# 75% రాయితీ పై జొన్న విత్తనాలు




**నమస్తే హైదరాబాద్ :** మండల పరిధిలోనిమాచవరం గ్రామములో జరిగిన ఫుట్ అండ్ మౌత్ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ను పశు సంవర్ధక శాఖ కందుకూరు ఉప సంచాలకులు డాక్టర్ జి. శ్రీధరరావు, సహాయ సంచాలకులు డాక్టర్ జె. చంద్ర మోహన్ పరిశీలించి వ్యాధి సోకితే ఉత్పదక శక్తి నశించి రైతు ఆర్థికంగా నష్ట పోతారని చెప్పారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు సార్లు ఉచితంగా అందిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పశు గ్రాసం సాగు చేసుకొనేవాళ్ళు 75% రాయితీ తో సి ఎస్ హెచ్ ఎం ఎఫ్ 24 వెరైటీ హైబ్రిడ్ జొన్న విత్తనాలు పశు వైద్య కేంద్రం, అన్నీ రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని, ఆధార్ కార్డు, పొలం పాస్ బుక్ తో పశు వైద్య సిబ్బంది ని కలవాలని తెలియజేసారు కార్యక్రమం మండల పశు వైద్యులు డాక్టర్ యస్. సుధాకర్, ఎంపీటీసీ లు శ్రీనివాసులరెడ్డి, కోటేశ్వరరావు చిరంజీవి రెడ్డి, మహేంద్ర, అయ్యలరెడ్డి, బీరం. వెంకటేశ్వర్లు,సాధినేని మాల్యాద్రి, నీలిశెట్టి. శ్రీను పశు వైద్య సిబ్బంది విజయ్ సాగర్,సుబ్బారావు, శ్రీమన్, జయ సుహాస్, భరత్, ప్రశాంతి, చరణ్య పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని కలిసిన చైర్మన్ ,డైరెక్టర్లు



**నమస్తే హైదరాబాద్ :** ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డిను సర్వాయపాలెం పిఏసిఎస్ చైర్మన్ , డైరెక్టర్లు మంగళవారం ఆయననుమర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శాలువాతో సత్కరించి, బొకే అందజేశారు.

# మస్కట్ నుంచి సురక్షితంగా ఇంటికి చేరిన మహిళ

**నమస్తే హైదరాబాద్ :** గ్రామానికి చెందిన షేక్ సబిహ పరి నిమిత్తం మస్కట్ వెళ్లి అక్కడ పరిస్థితులు బాగోలేక ఏజెంట్ల ద్వారా ఇబ్బందులు పడుతుందని ఆమె భర్త ఉస్మాన్ వలి ఎస్పీ కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై రమేష్ నెల్లూరు నుంచి ఏజెంట్ ను పిలిపించి మాట్లాడారు. తక్షణమే ఆమెను సురక్షితంగా ఇండియాకు రప్పించాలని ఎస్సై ఏజెంట్ కు సూచించారు. దీంతో ఆమె మంగళవారం సురక్షితంగా చిన్నగంజాం వచ్చి ఎస్సై రమేష్ కు కృతజ్ఞతలు తెలిపింది. ఇతర దేశాలకు వెళ్లేటప్పుడు ఏజెంట్లను నమ్మి మోసపోవద్దని ఎస్సై సూచించారు.




# రోడ్డు విస్తరణ పనులు



**నమస్తే హైదరాబాద్ :**పట్టణంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి రోడ్ల విస్తరణ కార్యక్రమ పనులుప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా తొలుత రోడ్డు విస్తరణ పనులకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను ప్రొక్లైన్ సహాయంతో మంగళవారం తొలగిస్తున్నారు.

# నిబంధనలను పాటించక పోతే కఠినచర్యలు.. ఆర్టీవో టివిఎన్ నాగలక్ష్మి, ఎం.వి.ఐ జె .అనిల్



**నమస్తే హైదరాబాద్ :** ,ప్రాంతీయ రవాణాశాఖ అధికారి టి.వి.యన్ లక్ష్మీ ఆధ్వర్యం లో ఆర్టిసి బస్టాండ్ దగ్గర వాహనములపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంవిఐ జంగాల అనిల్ వాహన చోదకులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించి అదేవిధంగా వాహనముల యొక్క ధ్రువపత్రాలను పరిశీలింశారు.. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా డ్రైవింగ్ లైసెన్సు లేకుండా నడుపుచున్న 7 ద్విచక్ర వాహనములను, ఒక ఆటో రిక్షా లపై కేసు నమోదుచేసి రూరల్ పోలీస్ స్టేషన్ లో సీజ్ చేశారు .ఈకార్యక్రమంలో భాగంగా ప్రాంతీయ రవాణశాఖాధికారి టివియన్ నాగ లక్ష్మీ వాహనచోదకులకు రహదారి భద్రత పై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని



వాహనమును నడుపునపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు వాహనములలో ఉంచుకోవలసిన ధృవీకరణ పత్రముల గురించి తెలియచేస్తూ డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తరువాతనే వాహనములను నడుపవలెనని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ ధరించి డ్రైవింగ్ లైసెన్సు కలిగివుండి అన్ని ధ్రువపత్రాలను అందుబాటులో ఉంచుకున్న వాహనచోదకులను ప్రోత్సహిస్తూ ఆపిల్ యిచ్చి ఇదేవిధంగా కందుకూరు నియోజకవర్గం లోని ప్రతి ఒక్క వాహనదారులు బాధ్యతగా ఉంటూ ఎవరు కూడా ప్రమాదాల బారిన పడకుండా సురక్షితంగా తమ గమ్యస్థానములకు చేరవలెనని తెలియచేశారు.

# స్కూటీని నడిపిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**నమస్తే హైదరాబాద్ :**ముసునూరు 15వ వార్డ్ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు, తన అభిమాని నాయబ్ కోసం బజాజ్ నూతన ఎలక్ట్రిక్ స్కూటీని నడిపి కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మంగళవారం ఉత్సహా పరిచారు.

# కర పత్రాలనుఆవిష్కరించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**నమస్తే హైదరాబాద్ :**,గ్రామ దేవత శ్రీ కలుగోళ శాంభవి దేవి దేవస్థానంలోసెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించే శరన్నవ రాత్రి మహోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మంగళవారంఆవిష్కరించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రాధాకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుంచి వైద్య శిబిరాలు




**నమస్తే హైదరాబాద్ :**మండలంలోని కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో కరేడు వైద్యాధికారి డాక్టర్ ఏ అనిల్ కుమార్ సిబ్బంది సమావేశం ఏర్పాటు చేసి స్వస్థనారి సశక్త్ పరివార్ గురించి అవగాహన కల్పించారు ... ఈ కార్యక్రమం ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతుందని వైద్యాధికారి వివరించినారు 17వ తేదీ ఆత్మకూరు, 18వ తేదీ అలగాయపాలెం ,19వ తేదీ కొల్లూరు పాడు, 20వ తేదీ మన్నేటికోట, 22 కే రాజుపాలెం 26వ తేదీ రామకృష్ణాపురం, 29వ తేదీ ఉలవపాడు వడ్డీ పాలెం ,నందు మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో ప్రత్యేకించి స్త్రీలకు సంబంధించి బిపి షుగరు క్యాన్సర్ , గర్భకోశ వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించెదరని ఈ అవకాశాన్ని నారీమణులందరూ ఉపయోగించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# యజమాన్యం, సిబ్బందికు అభినందన ఎమ్మెల్యే కావ్య



**నమస్తే హైదరాబాద్ :** తెలుగు బుల్లి తెరలో ఈటీవి 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డికు ఈటీవి సిఈవో బాపినీడ పంపిన గిఫ్ట్ ను కావలి ఈటీవి రిపోర్టర్ రామారావు మంగళవారం అందజేశారు. తెలుగువారి మనస్సును హత్తుకునేలా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలు ఛానెల్స్ గా విస్తరించి అనేక భాషల్లో తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న ఆయన ఈటీవి యాజమాన్యంను సిబ్బందిని అభినందించారు.

# వక్స్ చట్టం పై సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు బీజేపీ,టీడీపీ, జనసేనలకు చెంపపెట్టు

## ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడం మానుకోవాలి వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్....



**నమస్తే హైదరాబాద్ :** కేంద్రంలోని మోడీ సర్కార్ తీసుకొచ్చిన వక్ఫ్ చట్టంపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్రంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిందని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మంగళవారం న ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు..ఈ సందర్భంగా వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ పేద ముస్లింల కోసం నాటి దాతలు తమ ఆస్తులను వక్ఫ్ చేశారని, అట్టి ఆస్తులు అమ్మిన, కొన్న నేరమేనని అలాంటి పటిష్ట చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తుందని ఆయన విమర్శించారు. వైసీపీ పార్లమెంటులో బిల్లుకు వ్యతిరేకంగా మద్దతు ఇవ్వడంతో పాటు, సుప్రీంకోర్టు లో సైతం వక్ఫ్ బిల్లును వైసీపీ సవాల్ చేసిందని ఆయన గుర్తు చేశారు. మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ సర్కార్ ఈ వక్ఫ్ కొత్త చట్టం తీసుకువస్తే వాటికి టీడీపీ, జనసేన మద్దతు తెలిపి సుప్రీం కోర్ట్ తీర్పుతో అభాసు పాలయ్యారని ఏద్దేవా చేశారు.. సవరణలతో కూడిన ఈ కొత్త వక్ఫ్ చట్టంలోని పలు అంశాలపై దేశ వ్యాప్తంగా ముస్లింలు అభ్యంతరం తెలిపిన వాటినే సుప్రీం కోర్టు కూడా తప్పుపట్టిందని ఆయన గుర్తుచేశారు..ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా మోడీ సర్కార్ కొత్త వక్ఫ్ చట్టం తెస్తే వాటికి ముకుమ్మడీగా టీడీపీ,జనసేన పార్టీలు వత్తాసు పలికాయన్నారు..ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు తీర్పు మోడీ సర్కార్ తో పాటు టీడీపీ,జనసేన పార్టీలకు కూడా చెంపపెట్టులాంటిదేనని ఆయన వెల్లడించారు..మోడీ మాయలో పడి ముస్లిం వ్యతిరేక చర్యలకు టీడీపీ, జనసేన మానుకోవాలని హితవు పలికారు..లేకపోతే భవిష్యత్తులో ముస్లిం సమాజం నుంచి టీడీపీ, జనసేన పార్టీలు పెద్ద ఎత్తున్న వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు...

---

మరియు లోకాయుక్త పై అవగాహన కల్పిస్తున్న ఫోరమ్ ఫర్ ఆర్టీఐ లో చేరి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పని చేయాలని భావించే ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులతో పాటు కార్మికులు, మహిళలు, యువత, రైతులు, రైతు కూలీలు,విద్యార్థులు ముఖ్యంగా లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం పాటుపడే మేధావులు ఎఫ్ ఆర్టీఐ లో భాగస్వాములు కావాలని కోరారు.సహ చట్టం ద్వారా భారత దేశ ప్రజలు ఆర్టీఐ లు పెట్టీ అవినీతిని అరికట్టేందుకు కృషి చేయడానికి రాజ్యాంగం అవకాశం కల్పిస్తున్నది అని చెప్పారు.శాంతి యుతంగా ప్రభుత్వానికి ప్రజా సమస్యలు తెలిపి పరిష్కార మార్గాన్ని చూపే ఎఫ్ ఆర్టీఐ లో విద్యుత్ మరియు ఇతర ఉద్యోగులు కూడా రాష్ట్ర ,జిల్లా కమిటీ లను ఏర్పాటు చేయాలి అని కార్యకర్తలకు సూచించారు.

## కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేయాలి!-తహశీల్దార్ వి.లావణ్య



**నమస్తే హైదరాబాద్ :** , స్థానిక మండల వ్యవసాయాధికారి కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయాలలో పెంటకోత ప్రయోగాలు , కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయడం పై గ్రామ రెవిన్యూ అధికారులు , గ్రామ వ్యవసాయ సహాయకుల కు సంయుక్తంగా సమావేశము మంగళవారం జరిగింది. సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ వి. లావణ్య మాట్లాడుతూ అర్హులైన కౌలు రైతులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులను అందజేయాలని సూచించారు. వివిధ రకాల వ్యవసాయ రుణాలు , ఇతర ప్రయోజనాలు భూమి యజమానుల హక్కులకు భంగం కలిగించకుండా కౌలు రైతులకు ప్రభుత్వం లబ్ధి చేకూర్చుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు ,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు .

## త్వరలో అద్దంకి కి వస్తున్నా: డాక్టర్ అశోక్ కుమార్



**నమస్తే హైదరాబాద్ :** నియోజకవర్గానికి త్వరలో వస్తున్నానని నూతనంగా నియమించిన వైయస్సార్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ అశోక్ కుమార్ మంగళవారం పల్నాడులో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో తెలియజేశారు. ప్రతి గ్రామంలో కార్యకర్తలను కలుపుకొని పనిచేస్తానని ఆయన చెప్పారు. తాను ఒక సమన్వయకర్తలా కాకుండా సామాన్య కార్యకర్తల పని చేస్తానని డాక్టర్ అశోక్ కుమార్ భావోద్వేగంగా మాట్లాడారు. అధికారంలోకి వచ్చాక మొదట కార్యకర్తలు ఆ తర్వాత నాయకులకు ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. టిడిపి వాళ్లని పార్టీలో చేర్చుకునే ప్రసక్తే జరగదని డాక్టర్ అశోక్ కుమార్ తెలియజేశారు.మాజీ ఎమ్మెల్యే కరణం బలరాం, మాజీ రాజ్యసభ సభ్యులు వై.వి సుబ్బారెడ్డి, నందిగం సురేష్, హనిమిరెడ్డిల సహకారంతో పార్టీ విజయానికి కృషి చేస్తానని చెప్పారు.

## జిల్లా స్థాయి ఎస్సి సెల్ కార్యనిర్వాహక సమావేశం పల్నాడు జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము. చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది.






**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా కాసు ఫంక్షన్ హాల్ లో ఈ రోజు యస్సీ జిల్లా స్థాయి కార్యనిర్వాహక సమావేశంలో పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి.రామకృష్ణరెడ్డి పాల్గొని ప్రశాంగించారు.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి. శ్రీనివాసరెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు టీజేఆర్ సుధాకర్ బాబు,రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు, చిలకలూరిపేట మాజీ శాసనసభ్యులు మాజీ మంత్రి వర్యులు విడుదల రజిని, గురజాల మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి, సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి, నరసరావుపేట పార్లమెంట్ పరిశీలకులు పూనూరు.గౌతమ్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు,వివిధ మండలల ఎస్సి సెల్ అధ్యక్షులు,వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలు నిర్వహించిన టాటా కన్సల్టెన్సీ సర్వీస్





**నమస్తే హైదరాబాద్ :** టాటా కన్సల్టెన్సీ సర్వీస్ ఆధ్వర్యంలో మంగళవారం వేటపాలెం జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్లో జూనియర్స్ మరియు సీనియర్స్ విభాగాల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. స్వీయ ఆధారిత భారతదేశాన్ని నిర్మించడానికి నేను చేసే ఐదు పనులు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.జూనియర్స్ విభాగంలో పొన్నూరు. మనోజ్ఞ, మనోజ్ఞ భార్గవి, గంటా. లక్ష్మీ చైత్ర, సీనియర్స్ విభాగంలో పి. మధుమిత, బొడ్డు. హేమ, బి. పార్థు కుమార్ వరుసగా ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలు పొందారు. ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని ద్వారా విజేతలకు బంగారు, రజత, కాంస్య పతకాలతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. అబ్జర్వర్లు మరియు న్యాయ నిర్ణేతలుగా కె. సోమశేఖర్, ఎల్. అంజమ్మ వ్యవహరించారు. వారికి పాఠశాలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టాటా కన్సల్టెన్సీ సర్వీస్ స్టాఫ్, ఉమ్మిటి. వేణుగోపాలరావు, అత్తులూరి. సుబ్బారావు, పెండెం. పోతురాజు, బ్రహ్మానంద రెడ్డి పాల్గొన్నారు. విజేతలకు టీచర్స్, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## మండల స్థాయి అండర్ 14 మరియు17 క్రీడ సెలక్షన్స్ పోటీలు ప్రారంభం





**నమస్తే హైదరాబాద్ :** బండ్ల పాపయ్య హై స్కూల్ నందు మంగళవారం మండల స్థాయి అండర్ 14,17 బాలుర మరియు బాలికల క్రీడా ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అథ్లెటిక్స్, వాలీబాల్, కబాడీ వంటి పోటీలను నిర్వహించి వారిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. క్రీడల ద్వారా భవిష్యత్తులో విద్యార్థులు అత్యున్నత స్థాయికి ఎదగవచ్చని ఎంఈఓ తెలియజేశారు. నిర్వాహకులు ఎంపికను నిపక్షపాతంగా జరిపించాలని ఆయన సూచించారు. క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా తీసుకున్నప్పుడే ముందుకు పోతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





**నమస్తే హైదరాబాద్ :** అమరావతి రాజధాని నిర్మాణం కోసం 116లు క్యూ.అర్. కోడ్ ద్వారా జమచేసిన స్వాం ఐ.టీ.ఐ. ఉపాధ్యాయులు, విద్యారిని,విద్యార్థులు అమరావతి రాజధాని నిర్మాణం కోసం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా,తనవంతు ధన సహాయం చేసి, అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి పిలుపు మేరకు మన అంధ్రప్రదేశ్ అభివృద్ధి మన చేతులలోనే అంటూ,చేయి,చేయి, కలిపి అమరావతి కి జీవం పోద్దాం అమరావతి నిర్మాణం కోసం 116రూపాయలు ప్రభుత్వం కి అందించి మన నవ్యాంధ్ర రాష్టాన్ని నిర్మించి భావితరాల భవిష్యత్తుకి పునాది వేసి, ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైభవంగా నిర్మించి ప్రపంచ దేశాలు మన ఆంధ్రప్రదేశ్ వైపు దృష్టి సారించి పెట్టుబడులు పెట్టి,మనయువత ప్రతి ఒక్కరికి ఉద్యోగం,ఉపాధి ద్వారా గౌరవంగా,ఉన్నతంగా,ఆనందంగా జీవించటానికి కృషి చెయ్యాలన్న పిలుపుతో ఈ రోజు ముదినేపల్లి స్వాం ఐ.టీ.ఐ. ఇన్స్టిట్యూట్ ఆద్యాపకులు,విద్యార్ధిని,విద్యార్థులు ముందుకు వచ్చి తమవంతుగా అందరూ ఒక్కటిగా కలసి ప్రభుత్వం ద్వారా ఇచ్చిన క్యూ.అర్.కోడ్ కి 116రూపాలయలు చొప్పున విరాళాలు ఇచ్చారు ఈకార్యక్రంలో పాల్గొన్న అధ్యాపకులకు డాక్టర్ మనోజ్ దుస్సాలువాలథొ సత్కరించారు, వైష్ణవి,మనోజు లు అమరావతి అభివృద్ధి కి మాతో కలసి ప్రభుత్వంకి విరాళాలు ఇస్తున్న అందరికి ధన్యవాదాలు తెలియచేసారు

## కూటమి పాలనతో ప్రగతి బాట: ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**నమస్తే హైదరాబాద్ :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేసి చూపుతుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టం చేశారు. మండలంలో మంగళవారం చాకిచర్ల, పెదపట్టపుపాలెం గ్రామాలలో రూ. 45 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయడంతో పాటు, పెదపట్టపుపాలెంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా చాకిచర్ల గ్రామానికి చెందిన 35 వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి ఆయన కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించి, పాత, కొత్త నాయకులు కలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రజలకు సుపరిపాలనే లక్ష్యం.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ముఖ్యమంత్రి జగన్ రెడ్డి రాష్ట్ర ఖజానాను సొంత వారికి ధారాదత్తం చేసి, పరిపాలన వ్యవస్థను గాలికి వదిలేశారని విమర్శించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి సుపరిపాలన అందిస్తుందని భరోసా ఇచ్చారు. గత సార్వత్రిక ఎన్నికల్లో పెద్దపట్టపుపాలెం ప్రజలు తనపై నమ్మకంతో మంచి మెజార్టీతో దీవించారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామంలో ఏ అభివృద్ధి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట


రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ, ఇచ్చిన మాటకు కట్టుబడి వృద్ధులకు రూ. 4000, వికలాంగులకు రూ. 6000, శాశ్వత అంగవైకల్యం ఉన్నవారికి రూ. 15,000 పెన్షన్ అందిస్తున్నామని గుర్తు చేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆశయం మేరకు, పిల్లలందరూ చదువుకోవాలనే ఉద్దేశంతో 'తల్లికి వందనం' పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అందరికీ ఒక్కొక్కరికి రూ. 15,000 ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. వీటితో పాటు మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, మత్స్యకారులకు రూ. 20,000 ఆర్థిక సహాయం వంటి పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. కార్యక్రమానికి ముందుగా, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్, టీడీపీ వ్యవస్థాపకులు ఎన్.టి. రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యేకు గ్రామస్తులు, మహిళలు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున, తూపిలి రమేష్, పార్టీ నాయకులు సుదర్శి శీను, ఎందేటి శ్రీను, మిరియం భాస్కర్, సాంబయ్య వెంకటేశ్వర్లు, తాటితోట రవి, పున్నేపల్లి రవి, తోట కోటేశ్వరరావు, గంటా వెంకటేశ్వర్లు, మిరియం వెంకటేశ్వర్లు, తోట భాగ్యం, ఆవుల వాసు, ఆవుల రామ్మూర్తి, పి. రామ్మూర్తి, బ్రహ్మారెడ్డి, వెంకట్ రెడ్డి, అశోక్, ప్రసాద్, అప్పాడి నాగరాజు, పార్ల గోవిందు, మండలంలోని అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మాచర్ల కు రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**నమస్తే హైదరాబాద్ :**పల్నాడు జిల్లా మాచర్లలి పట్టణంలో ఈ నెల 20 వ తేదీన లి జరిగే స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మన ప్రియతమ నాయకులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పాల్గొననున్నారు.


కావున నియోజకవర్గం లోని అన్ని మండలాల నేతలు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# సినిమా



## ఒకప్పుడు అల్లు అర్జున్ ఇంటికి ఇటుకలు మోశాడు..

పదో తరగతికే చదువు మానేశాడు. బతుకుదెరువు కోసం హైదరాబాద్ వచ్చాడు. పొట్ట కూటి కోసం ఈ మహా నగరంలో ఎన్నో రకాల పనులు చేశాడు. ఓ వైపు నాటకాల్లో నటిస్తూనే కూలీ పనులు కూడా చేశాడు. అలా హైదరాబాద్ లో ఎందరో సినీ ప్రముఖుల ఇంటి నిర్మాణంలో పాలు పంచుకున్నాడు. ముఖ్యంగా చిరంజీవి కొత్త ఇంటికి .. అల్లు అరవింద్ గారి ఇంటికి అలాగే టాలీవుడ్ ఐకాన్ స్టార్ ఇళ్ల నిర్మాణంలోనూ కూలీగా పని చేశాడు. ఫిలిం నగర్ కల్చరల్ సెంటర్ భవన నిర్మాణానికి కూడా వర్క్ చేశాడు. అలాగే దిగ్గజ దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి ఇంటి నిర్మాణంలో కూడా ఓ కూలీగా భాగమయ్యాడు. అయితే ఎంత కష్టమొచ్చినా తన మనసులోని నటనాభిరుచిని వదిలేసుకోలేకపోయాడు. నాటికలు, నాటకాలు, స్టేజ్ షోలు చేస్తూనే యాక్టింగ్ లో శిక్షణ తీసున్నాడు. తన ట్యాలెంట్ తో సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టాడు. విలన్ గా, సహాయక నటుడిగా ఇప్పటివరకు సుమారు 40 సినిమాలు చేశాడు. శర్వానంద్ కో అంటే కోటి సినిమాతో తెలుగు ఆడియెన్స్ ను పలకరించాడీ నటుడు. ఆ తర్వాత ప్రతినిధి, నగరం నిద్రపోతున్న వేళ, శమంతక మణి, వంగవీటి, రాధ, ఘాజీ, మనమంతా, ఆర్ ఎక్స్ 100, జార్జ్ రెడ్డి, పలాస, జాంబిరెడ్డి, భీమ్లా నాయక్, మంగళవారం, తంత్ర, సరిపోదా శనివారం.. ఇలా దాదాపు 40 సినిమాల్లో నటించిన ఈ హీరో ఇటీవలే కానిస్టేబుల్ కనకం వెబ్ సిరీస్ లోనూ తళుక్కుమన్నాడు.ఇంతకీ ఇళ్ల నిర్మాణంలో కూలీగా పని చేసి ఇప్పుడు టాలీవుడ్ ఫేమస్ నటుడిగా మారింది ఎవరనుకుంటున్నారా? లక్ష్మణ్ మీసాల. ఈ పేరు చెబితే చాలా మందికి గుర్తుకు రాకపోవచ్చు కానీ పాయల్ రాజ్ పుత్ నటించిన మంగళవారం సినిమాలో చూపు సరిగ్గా లేని వ్యక్తి అంటే ఇట్టే గుర్తు పడతాడు. ఈ సినిమాలో లక్ష్మణ్ నటనను ఎవరూ అంత ఈజీగా మర్చిపోలేరు. ఆ మధ్యన ఓ సినిమా ప్రమోషన్లలో పాల్గొన్న అతను తన వ్యక్తిగత జీవితం గురించి ఇలా చెప్పుకొచ్చాడు.'పర్లాకిమిడి దగ్గర రాయనిపేట మాది. చదువు ఒంటపట్టలేదు. మెడికల్ షాపులో కొంతకాలం పనిచేశాను. ఏం చేయాలనే ఆలోచన లేకుండానే హైదరాబాద్ వచ్చేశాను. పొట్ట కూటి కోసం బిల్డింగ్స్ నిర్మాణానికి సంబంధించిన కూలి పనులు చేశాను. అలా చిరంజీవి గారి కొత్త ఇంటికి .. అల్లు అరవింద్ గారి ఇంటికి .. బన్నీగారి ఇంటికి సంబంధించిన కూలి పనులు కూడా చేశాను. ఇదే సమయంలో దీక్షితులుగారి దగ్గర నటన నేర్చుకున్నాను. ఈ రోజున నేను ఈ స్థాయికి రావడానికి కారకులు ఆయనే' అని చెబుతున్నాడు లక్ష్మణ్ మీసాల.





## టమాటాలతో జాగ్రత్త! అతిగా తింటే ఈ ఆరోగ్య సమస్యలు తప్పవు..

టమాటాలు మన వంటగదిలో రోజువారీ ఉపయోగించే ఒక ముఖ్యమైన వస్తువు. కొన్ని వంటకాలకు రుచిని పెంచుతాయి. టమాటాలో అనేక పోషకాలు, విటమిన్లు, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. టమాటాలో ఉండే విటమిన్ సి, లైకోపీన్, ఫైబర్ రక్తహీనత, ఆస్తమా, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు ఉన్నవారికి ప్రయోజనకరంగా ఉంటాయి. అయితే, ఏ పదార్థం అయినా అతిగా తింటే శరీరానికి హాని చేస్తుంది.

టమాటాలు ఎక్కువగా తింటే కలిగే 4 ప్రధాన సమస్యలు ఇవి:

అసిడిటీ: టమాటాలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. దీనిని అధికంగా తీసుకుంటే అసిడిటీ సమస్యలు వస్తాయి.

గ్యాస్ సమస్య: మీకు కడుపులో గ్యాస్ సమస్య ఉంటే, టమాటాలను ఎక్కువగా తినకూడదు. ఈ సమస్య తగ్గించుకోవాలంటే తక్కువ పరిమాణంలో టమాటాలు తినాలి.

కిడ్నీలో రాళ్ళు: కిడ్నీలో రాళ్ల సమస్య ఉన్నవారు టమాటాలను తినకూడదు. టమాటా గింజలు పిత్తాశయంలో రాళ్లకు కారణం అవుతాయి. అందుకే టమాటాలు తినేటప్పుడు గింజలు తీసేసి తినడం మంచిది.

గుండెలో మంట: టమాటాలు ఎక్కువగా తినడం వల్ల గ్యాస్ సమస్యలు పెరిగి గుండెలో మంట వస్తుంది.

అంతేకాకుండా, టమాటాలు అధికంగా తీసుకుంటే గొంతు, నోరు మండడం, తలతిరగడం లాంటి సమస్యలు కూడా రావచ్చు. టమాటాలో ఫ్రక్టోజ్ అధికంగా ఉంటుంది. అది కొందరిలో హిస్టామిన్ ప్రతిచర్యలకు కారణం అవుతుంది. టమాటాలో సోలనిన్ అనే ఆల్కలాయిడ్ ఉంటుంది. అది కీళ్లనొప్పులు, వాపులకు దారితీస్తుంది.

గమనిక: ఈ కథనంలో పేర్కొన్న ఆరోగ్య సమాచారం సాధారణ అవగాహన కోసం మాత్రమే. టమాటాలు తినడం వల్ల మీకు ఏవైనా ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని భావిస్తే, వైద్య నిపుణుడిని సంప్రదించడం మంచిది. సొంతంగా వైద్యం చేసుకోవడం తగదు.



## ఈ మసాలా దినుసు తింటే మీ ప్రాణాలకే రక్షణ! ఎలాగో చూడండి..

నల్ల మిరియాలు మన రోజువారీ వంటగదిలో ఉండే ఒక సాధారణ మసాలా దినుసు. ఇది కేవలం ఆహారానికి ఘాటైన రుచి, మంచి వాసన ఇవ్వడానికి మాత్రమే కాకుండా, మన శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు అందిస్తుంది. నల్ల మిరియాలలో పైపెరిన్ అనే పోషకం ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది.

జీర్ణక్రియకు సహాయం: మిరియాలు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. అవి కడుపులో హైడ్రోక్లోరిక్ ఆమ్లం ఉత్పత్తిని పెంచుతాయి. అది ఆహారం సరిగ్గా జీర్ణం కావడానికి సహాయం చేస్తుంది. ముఖ్యంగా, అవి ఇతర పోషకాలను శరీరం గ్రహించే సామర్థ్యాన్ని పెంచుతాయి.

బరువు తగ్గడంలో కీలక పాత్ర: మిరియాలు ఆహారంలో కలిపినప్పుడు జీవక్రియను వేగవంతం చేస్తాయి. అది శరీరం నుంచి కొవ్వును కరిగించడానికి సహాయపడుతుంది. దానివల్ల బరువు అదుపులో ఉంటుంది.

దగ్గు, జలుబు నివారణ: మిరియాలలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. అవి దగ్గు, జలుబు సమస్యలను తగ్గిస్తాయి. తేనెతో మిరియాల పొడి కలిపి తీసుకుంటే గొంతు నొప్పి, రొమ్ము పట్టే సమస్యలకు ఉపశమనం లభిస్తుంది.

మంట తగ్గించడం: మిరియాలలోని పైపెరిన్ కీళ్ల నొప్పులు, మంట వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇది నొప్పులను తగ్గించే గుణం కలిగి ఉంటుంది.

మెదడు ఆరోగ్యం: నల్ల మిరియాలు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. అవి మెదడుకు సంబంధించిన వ్యాధులను నివారించడంలో సహాయం చేస్తాయి.

ఈ ప్రయోజనాలన్నిటినీ పరిగణనలోకి తీసుకుంటే, నల్ల మిరియాలు కేవలం ఒక మసాలా దినుసు కాదు. ఆరోగ్యానికి మంచి ఔషధం అని చెప్పవచ్చు. ప్రతిరోజు ఒక చిటికెడు మిరియాల పొడిని మీ ఆహారంలో చేర్చుకోవడం ఒక ఆరోగ్యకరమైన అలవాటు.

గమనిక: ఈ కథనంలో పేర్కొన్న ఆరోగ్య ప్రయోజనాలు, సూచనలు కేవలం సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఇది వైద్య సలహాకు ప్రత్యామ్నాయం కాదు. ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నా, లేదా ఆహారపు అలవాట్లలో పెద్ద మార్పులు చేసుకోవాలని అనుకున్నా, వైద్య నిపుణుడిని సంప్రదించడం తప్పనిసరి.

## వాడో పంది.. సిగ్గు లేకుండా లైవ్ షోలో సూర్యకుమార్‌పై పాకిస్తాన్ మాజీ క్రికెటర్ దారుణ వ్యాఖ్యలు

ఆసియా కప్‌లో భారత్-పాకిస్తాన్‌ల మధ్య చేతులు కలపకపోవడంపై వివాదం మరింత ముదిరింది. పాకిస్థాన్ మాజీ ఆటగాళ్లు నీచమైన, అసభ్యకరమైన వ్యాఖ్యలకు దిగుతున్నారు. పాకిస్థాన్ మాజీ క్రికెటర్ మహ్మద్ యూసఫ్ లైవ్ షోలో భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ను పంది అని సంబోధించాడు. అంతేకాకుండా, యూసఫ్ భారత జట్టుపై సంచలన ఆరోపణలు కూడా చేశాడు. భారత్ అంపైర్లు, మ్యాచ్ రెఫరీలను ఉపయోగించి పాకిస్తాన్‌ను వేధిస్తోందని యూసఫ్ ఆరోపించాడు.

మహ్మద్ యూసఫ్ వివాదాస్పద వ్యాఖ్యలు

మహ్మద్ యూసఫ్ ఆసియా కప్ గురించి జరుగుతున్న ఒక టీవీ షోలో సమా టీవీలో క్రికెట్ ఎక్స్‌పర్ట్‌గా కూర్చుని, ఉద్దేశపూర్వకంగా సూర్యకుమార్ యాదవ్ పేరును తప్పుగా పలికి, అతన్ని పంది అని సంబోధించాడు. యూసఫ్ సమా టీవీలో మాట్లాడుతూ.. "భారత్ తమ సినీ ప్రపంచం నుండి బయటకు రాలేకపోతోంది. వారు గెలవడానికి ప్రయత్నిస్తున్న తీరు, అంపైర్లను ఉపయోగించుకుంటున్న తీరు, మ్యాచ్ రెఫరీ ద్వారా పాకిస్థాన్‌ను వేధిస్తున్న తీరు సిగ్గుచేటు. ఇది చాలా పెద్ద విషయం" అని అన్నాడు.

పాకిస్తాన్‌కు పరాభవం

ఆసియా కప్‌లో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ ఏకపక్షంగా ఓడిపోవడమే కాకుండా, ఇప్పుడు మైదానం బయట కూడా తీవ్ర పరాభవాన్ని ఎదుర్కొంటోంది. మ్యాచ్ రెఫరీ ఆండీ పైక్రాఫ్ట్ భారత్-పాకిస్తాన్ ఆటగాళ్లను చేతులు కలపకుండా ఆదేశించారని పాకిస్థాన్ జట్టు ఆరోపించింది. దీనిపై పీసీబీ ఐసీసీకి రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి, పైక్రాఫ్ట్‌ను పాకిస్థాన్ తదుపరి మ్యాచ్ నుంచి తొలగించాలని కోరింది. అయితే, ఐసీసీ ఈ డిమాండ్‌ను తిరస్కరించింది. ఐసీసీ ప్రకారం, పైక్రాఫ్ట్ అలాంటిదేమీ చేయలేదు. నివేదికల ప్రకారం, భారత జట్టు కూడా మ్యాచ్ రెఫరీ తమతో అలాంటిదేమీ చెప్పలేదని తిరస్కరించింది.పాకిస్థాన్ ఆసియా కప్‌ను బహిష్కరిస్తామని కూడా బెదిరించింది. కానీ అలా చేయడం కూడా కష్టమే, ఎందుకంటే ఈ చర్య వారికి భారీ ఆర్థిక నష్టాన్ని కలిగిస్తుంది. పీసీబీ వర్గాల ప్రకారం.. ఈ నిర్ణయం తీసుకుంటే ఐసీసీ చీఫ్ జై షా పాకిస్థాన్‌పై భారీ జరిమానా విధించవచ్చు. దీనిని భరించే శక్తి పీసీబీకి లేదు.



## ఆసియా కప్ ఫైనల్ రేసులో భారత్..

ఆసియా కప్ 2025 సెప్టెంబర్ 9న అబుదాబిలో ఆఫ్ఘనిస్తాన్, హాంకాంగ్ మధ్య జరిగిన మ్యాచ్‌తో ప్రారంభమైంది. ఈ ఎడిషన్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతోంది. ఇందులో భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, ఒమన్, యూఏఈ, హాంకాంగ్ దేశాలు పాల్గొంటున్నాయి. ట్రోఫీ కోసం పోరాటం ఉత్కంఠభరితంగా ఉండగా, ప్రైజ్ మనీ గురించి కూడా అభిమానులు అంతే ఆసక్తిగా ఉన్నారు.

విజేతకు రూ. 2.60 కోట్లు

నివేదికల ప్రకారం.. ఈసారి విజేత జట్టు రూ.2.60 కోట్లు ప్రైజ్ మనీగా గెలుచుకుంటుంది, రన్నరప్‌గా నిలిచిన జట్టుకు రూ.1.30 కోట్లు లభిస్తాయి. ఐతే, ఏసియన్ క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) ఇంకా ఈ లెక్కలను అధికారికంగా ధృవీకరించలేదు. కానీ, గత ఎడిషన్ల కంటే ప్రైజ్ మనీ భారీగా పెరిగినట్లు తెలుస్తోంది. గత ఏడాది (2024)లో విజేత జట్టుకు రూ. 1.5 కోట్లు లభించగా, రన్నరప్‌గా నిలిచిన జట్టుకు రూ. 82 లక్షలు దక్కాయి.

భారత్ అద్భుతమైన ఆరంభం

భారత జట్టు సెప్టెంబర్ 10న యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి తమ ప్రస్థానాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో కూడా 7 వికెట్ల తేడాతో సులభంగా గెలిచింది. డిఫెండింగ్ ఛాంపియన్‌లు, ఇప్పటికే ఎనిమిది సార్లు ఆసియా కప్‌ను గెలిచిన భారత జట్టు మరోసారి బలమైన పోటీదారుగా కనిపిస్తోంది.

తదుపరి ఏమిటి?

భారత్ తమ చివరి గ్రూప్ మ్యాచ్‌ను దుబాయ్‌లోని షేక్ జాయెద్ స్టేడియంలో ఒమన్తో ఆడనుంది.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..